ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 25 జూన్, 2025 | పేజీలు : 08

## సజావుగా ఎరువులు, మందుల విక్రయాలు..


వివరాలు మెయిన్‌లో...

# సర్పంచ్‌లు లేక కుంటుపడిన అభివృద్ధి

### పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది న్నర దాటి పోయింది. అన్ని స్థానిక సంస్థలకు సంబంధించిన పాలక వర్గాల గడువు ముగిసింది. అన్ని పాలక వర్గాలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. పంచాయతీల పదవీ కాలం 2024 జనవరి 31వ తేదీన, జిల్లా, మండల పరిషత్లగడువు2024 జూలైలో ముగిసింది. గ్రామాల్లో సర్పంచ్ లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. ప్రజా ప్రతినిధులు లేక గ్రామాల్లో గ్రామాల పరిస్థితి దయనీయంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్పంచుల పదవీకాలం ముగిసిపోయింది. అప్పటినుండి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామ పంచాయతీలు పరిపాలన కొనసాగుతుంది. గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆశించిన స్థాయిలలో పని జరగడం లేదు. ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగాఉన్న12,815గ్రామపంచాయతీలు ఉండగా జయశంకర్



భూపాలపల్లి జిల్లాలో 223 గ్రామ పంచాయతీలు అభివృద్ధి కి నోచుకోవడం లేదు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల సకాలంలో ఉండకపోవడంతో గ్రామాల్లో డ్రైనేజ్ లోఎక్కడ వేసిన చెత్త అక్కడనే అనే విధంగా తయారయింది. కొన్ని గ్రామాల్లో కార్యదర్శుల వద్ద డబ్బులు లేక సకాలంలో విద్యుత్ దీపాలు వెలగక పారిశుద్ధం లోపించడం జరుగుతుంది. డ్రైనేజీల్లో చెత్త చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలపై ఇంకా ప్రజల్లో అవగాహన కలగడం లేదు. గ్రామ స్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు అంతా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అవగాహన కలిగించే పనిలో ఉండేది. సర్పంచులు లేక పోవడంతో గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అవగాహన కల్పించే వారే లేకపోవడం దీంతో ప్రభుత్వానికి అనుకున్న స్థాయిలో ప్రజల నుండి స్పందన రావడం లేదు. స్థానిక సంస్థలకు పాలక మండళ్లు లేకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికలు ఇప్పుడప్పుడే జరిగేలా కనిపించడం లేదు. మంత్రులు నేడురేపు అంటూ ప్రకటనలు చేస్తు న్నా.. ఎన్నికలు మాత్రం ఆలస్యం అయ్యే అవకాశాలే కనిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలఅంశంపై కోర్టులో వాదనలు జరిగాయి. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు 30 రోజుల సమయం కావాలని కోరింది. ఇక ఎన్నికల కమిషన్ 60 రోజులగడువు కావాలని కోరింది. మొత్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఆగస్టు వరకు జరిగే అవకాశం కనిపిస్తుంది. ఇలాంటి తరుణంలో గ్రామాల్లో సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహుల్లో నిరోత్సాహం మొదలైంది.



## మహిళా పాలిటెక్నిక్ కళాశాల తనిఖీ

### కలెక్టర్ పి ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** సంగుపేట లోని వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.విద్యార్థులు వివరాలు, సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలల తరగతి గదులను హస్టల్ రూములను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలో గల సౌకర్యాలను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్‌కు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్,ఆర్డీఓ పాండు, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు వ్యవసాయం పండుగైంది

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** వ్యవసాయాన్ని పండుగగా మార్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ వ్యవసాయ క్లస్టర్ సంగుపేట గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ సబంరాలలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్బంగా మంత్రి అధికారులను, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లో 9వేల కోట్లు రైతు భరోసా నిదులురైతుల ఖాతాలలో జమ చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో రూ. 425.17 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. 18 నెలల కాలంలో రాష్ట్రంలో 80 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ అబివృద్ధికి కేటాయించారన్నారు.సంగారెడ్డి జిల్లాలో 3,12, 879 మంది రైతుల ఖాతాలలో రూ. 383 .48 కోట్ల రూపాయలు ఎకరాలకు ఆరువేల చొప్పున పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నదన్నారు. రైతు రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా మార్చే విదంగా ప్రభుత్వం రైతు సంక్షేమమే ద్యేయంగా రైతు భరోసా పథకంతో పాటు సన్నదాన్యానికి క్వింటారు రూ. 500 బోనస్ రూ. 2లక్షల ఋణమాపీ లాంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో భరోసా 96 శాతం మంది రైతులకు అందజేసినట్లు తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రైతు భరోసా డబ్బులను వినియోగించుకొని నాణ్యమైన ఎరువులను, విత్తనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్ద కొనుగోలు చేసి బంగారు పంటలు పండించాలన్నారు. జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీఓ పాండు సంబందిత శాఖల అధికారులు రైతులు ,రైతు సంఘనాయకులు ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో.. భవిష్యత్తు నాశనం..



### కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం/కమలాపూర్:** గంజాయి వంటి మత్తు పదార్థాలను వాడటం వల్ల యువత భవిష్యత్తులో తమ జీవితాలను నాశనం చేసుకోవాల్సి వస్తుందని కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కమలాపూర్ ఎంజెపి పాఠశాలలో స్థానిక సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఏసిపి మాట్లాడారు.చిన్నతనం నుంచే సత్ప్రవర్తన కలిగి ఉంటూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవిందర్, ఉపాధ్యాయ బృందం, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్(సిద్దిపేట):** ఆర్థిక ఇబ్బందులతో ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగదేవ్‌పూర్‌లో జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రాగుల నర్సింలు (36) ఆర్థిక ఇబ్బందుల మూలంగా భార్య లక్ష్మి తో సోమవారం రాత్రి గొడవపడి బయటకు వెల్లిపోయినట్లు తెలిపారు. ఈ క్రమంలో గ్రామ సమీపంలోని తన పొలం వద్ద చెట్టు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. అయితే ఇంటి నుండి వెళ్లిపోయిన నర్సింలు రాత్రి 10 గంటలవరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. తమ వ్యవసాయ బావి వద్ద వెళ్లి చూసే సరికి చెట్టుకు ఉరి వేసుకుని ఉన్నట్లు వారు తెలిపారు. మంగళవారం మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తు ప్రారంభించారు. రైతు మృతికి గల కారణాలపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు..

ప్రజాపక్షం/నర్సంపేట:వరంగల్ జిల్లా రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వమని, విజయోత్సవాల పేరుతో గత సీజన్ రైతు భరోసా, వడ్లకు బోనస్ ఎగవేసిన రేవంత్ సర్కార్ అని, స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పడుతున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు రూ.15,000ల చొప్పున ఇస్తామని చెప్పి రూ. 12వేలకే పరిమితం చేయడం మోసం చేయడమేనన్నారు. గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నారూ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా... కౌలు రైతులకు రైతుభరోసా ఇవ్వనందుకా... రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా.. రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా.. సంబరాలు జరుపుకుంటున్నారని విమర్శించారు. అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేశారని, దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేశారన్నారు. ఏడాదిన్నర పాలనలో ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వనందుకా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరపలేదన్నారు. జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించడంలేదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ ను అటకెక్కించారని విమర్శించారు.

# మున్నూరుకాపు భవనం కోసం రూ.7.05 కోట్లు

ప్రజాపక్షం/హనుమకొండ : హనుమకొండ జిల్లా మున్నూరుకాపు భవన నిర్మాణం కోసం రూ.ఏడు కోట్ల ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసి, శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, జిల్లా కాపు సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ విలేఖరుల సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 15 ఏండ్ల మున్నూరుకాపు భవన నిర్మాణం కలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నెరవేర్చారని తెలిపారు. కాపు కులస్తుల ఓటు బ్యాంకును వాడుకున్న గత పాలకులకు చెంపపెట్టుగా ఉండేలా ఆరు నెలలో భవనం పూర్తి చేసుకుంటామని చెప్పారు. కార్పొరేటర్ మానస రాంప్రసాద్,మాజీ కార్పొరేటర్ అల్లం నాగరాజు,యూత్ నాయకులు పవన్ తోట, సురేందర్,లక్ష్మణ్,మనోహర్,సతీష్, పున్నం చందర్, రాజ్ కుమార్, రాకేష్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

# రైతు వేదిక వద్ద బారులుదీరిన రైతులు, నాయకులు

ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలో పండుగ వాతావరణంలో రైతువేదికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. జిల్లా కేంద్రంలోని ఏటిగడ్డతండ రైతువేదిక నుండి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రైతులతో కలిసి హాజరయ్యారు. ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమాన్ని తిలకించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటుగా కేసముద్రం, బయ్యారం, గంగారం, గార్ల, గూడూరు, కొత్తగూడ, నెల్లికుదురు, ఇనుగుర్తి, మరిపెడ, తొర్రూర్, మరిపెడ, డోర్నకల్, సీరోలు, కురవి, దంతాలపల్లి, చిన్నగూడూరు, పెద్దవంగర, నరసింహులపేట మండలాల్లో 49రైతు వేదికలను రైతులతో ముఖ్యమంత్రి కార్యక్రమానికి ఏర్పాటుచేశారు. రైతు వేదికల వద్ద పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు సుందరంగా అలంకరించి రైతులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయశాఖ అధికారులు శ్రీనివాసరావు, మురళి, హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, నోడల్ అధికారులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ భూమిని రక్షించాలి

## హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి డిమాండ్

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ఆలయ భూమిని కబ్జాకోరల నుండి రక్షించాలని హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి ఇన్‌ఛార్జి డాక్టర్ సుతారి సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోని ఈదమ్మగడ్డలో గల 1 ఎకరం 1 గుంట శ్రీ హనుమాన్ ఆలయానికి చెందినదిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1966 లోనే ప్రకటించి, పహాణీలో అప్పటి ఆలయ అర్చకులు ముదుంబ సుదర్శన్‌రావు,ముదుంబశింగరాచారి పేరుపై దేవర, యినాంగా ఆలయ నిర్వహణ, రోజు వారీ కైంకర్యాల కోసం కేటాయించారు.కాలక్రమేణా భూమిపై అనుభవదారులుగాఉన్నసుదర్శన్‌రావు శింగరాచారి వారసులను అనుభవదారులుగా చేర్చుతూ పహాణీ రికార్డులలో పొందుపరిచారు. 2008లో ఇట్టి భూమిని (దేవర యినాం, నేటి శ్రీ క్షేత్రం, అంగడి రోడ్) అనుభవదారులు రియలెస్టేట్ వ్యాపారులకు 500 గజాలు రోడ్డు కొరకు విక్రయిస్తుండగా, హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీ అడ్డుకొని ములుగు తహసీల్దార్, సబ్ కలెక్టర్‌లకు మెమోరాండాలను సమర్పించారు. స్పందించిన అప్పటి ములుగు డివిజన్ సబ్ కలెక్టర్ జి సువర్ణా పాండా దాస్ 25 నవంబర్ 2008న పూర్తి నివేదికను అందజేయాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దారుకు నిర్దేశించారు. ఆనాడు ఆలయ భూమి భూబకాసుల నుండి కాపాడారు. నేటికి ఆ భూమి దేవర యినాంగా రికార్డులలో పొందుపరచబడి ఉంది. నేడు తాత్కాలికంగా బస్సు షెడ్ నిర్మించడమనే సాకుతో అట్టి ఆలయ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నందున ఆ గుడి భూమినిఅందరూ కలిసి రక్షించుకోవాలన్నారు. ఇప్పటికైనా తాత్కాలిక బస్సు షెడ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని ఆలయ భూమి పరిరక్షణ సమితి ఇన్‌ఛార్జి డాక్టర్ సుతారి సతీష్ హెచ్చరించారు.

# ఎర్రజెండా పోరాటాలే ప్రజా సమస్యలకు పరిష్కారం

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ప్రజాపక్షం/ నర్సంపేట : సమస్యలతో సతమతమవుతున్న పేదలకు ఎర్రజెండా పోరాటాలే ఏకైక శరణ్యమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ ఎంసిపిఐ(యు) జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ బైరబోయిన నర్సయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచిన పేదల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని, సొంత ఇంటి స్థలం ఇల్లు లేక వేలాది మంది పేదలు పాలకుల ఎన్నికల హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని, కానీ రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలలో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించటం పరిపాటిగా మారిందని, పోరాడితే తప్ప ప్రజా సమస్యలు పాలకులకు గుర్తు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, స్థానిక శాఖ కార్యదర్శులు జన్ను జమున, గజవెల్లి జగపతి, చొప్పరి పద్మ సదానందం, గణిపాక బిందు, నకినబోయిన భవాని, వెన్నెల, భారతి, జ్యోతి, రతన్, స్వరూప, పద్మ, అజయ్, అశోక్, శివ, స్వామిలతోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి

## ఎఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట డివిజన్‌లో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం రోజున వరంగల్ డిఈవో జ్ఞానేశ్వర్‌కు అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఉంటే , అనధికారికంగా 09 ప్రైవేట్ పాఠశాలలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటన్నారు. నర్సంపేట పట్టణంలో అనధికారికంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై డిఈఓ సమగ్ర విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి, విద్య శాఖను తప్పుదోవ పట్టిస్తున్న ఆ స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు, జావాజి శ్రీజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ దత్తురెడ్డి మృతి పట్ల సంతాపం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : సీనియర్ జర్నలిస్ట్, వరంగల్ జిల్లా ఈనాడు స్టాఫ్ రిపోర్టర్ దత్తు రెడ్డి హఠాన్మరణం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దత్తు రెడ్డి హఠాన్మరణం అత్యంత బాధాకరమని వారు అన్నారు. హైదరాబాద్, నల్గొండ, వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ గా అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న దత్తు రెడ్డి మరణం చాలా బాధకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం పట్ల తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజీ వినియోగించుకోవాలి

## కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజాపక్షం/ములుగుప్రతినిధి: జిల్లా ప్రజలు ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజిని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో ప్రత్యేక టూర్ ప్యాకేజీ పోస్టర్, ప్రచార కరపత్రాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూట్ 1లో రామప్ప బోగతా జలపాతం మల్లూరు ఎక్స్‌ప్రెస్ బస్సు ద్వారా సందర్శనకు ఒక్కొక్కరికి రూ.530 ఒక్కరోజుకు అదేవిధంగా రూట్ 2 ద్వారా పంచారామాలు ప్రసిద్ధ 5 శివక్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట సందర్శనకు ఒక్కొక్కరికి రూ.2300 రెండు రోజులు భక్తులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, హనుమకొండ బస్టాండ్ నుండి ఈ నెల 27న పంచారామాలు యాత్ర బస్సు బయలుదేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజ్‌కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నతో భిక్షపతి భేటీ



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: పట్టభద్రుల ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల అసోసియేషన్ నాయకులు ముంజల భిక్షపతి గౌడ్ హైదరాబాద్ క్యూన్యూస్ కార్యాలయంలో మంగళవారం కలిసి నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడారు. భిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం ఇంత వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగం పెరిగిపోతుందని నిరుద్యోగులఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని,స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. హైకోర్టు ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు పెడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించి కూడా పట్టించుకోవడం లేదని ముంజాల అన్నారు. గ్రామ పాలన అస్తవ్యస్తంగా మారిందని అధికార పార్టీ నాయకులు పెత్తనం చేస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం భయపడుతుందని అన్నారు. త్వరలో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ములుగు జనరల్ స్థానం చేయాలని ఏటూరునాగారం చేయాలని ముంజాల అన్నారు.

# తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు విడుదల



ప్రజాపక్షం/నెక్కొండ : తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి రైతులకు సరైన సమయంలో అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, చిత్రపటాలకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీఅశోక్, పెండ్యాల హరి ప్రసాద్ లు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎవరు ఎన్ని చెప్పినా ఇది ఆగదని ఓట్ల కోసమే అంటూ కొందరు పిచ్చి కూతలు కూస్తున్నారని, కానీ గతంలో వారు కూడా రైతులకు ఇలాగే ఇచ్చారు కదా గురుజ గింజ తన నలుపు ఎరగదు అన్నట్లు వారు చేసిన పనులు ఇతరులపై చూపడం సరైనది కాదని వారు ఘాటుగా విమర్శించారు. రైతులకు పంట పెట్టుబడి కోసం ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం రాజకీయ కోణంలో చూడకూడదని రైతుల ఉసురు తగులుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో నర్సంపేట న్యాయస్థాన ఏజిపి బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమల నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, కిసాన్సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, పలుసం రాములు, ఇటికాల సజీవ, మెండే రవి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు హాని చేసే ఎంవి యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** రవాణా రంగ కార్మికులకు నష్టం చేసే ఎంవీ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు జి. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ట్రాన్స్ పోర్ట్ జిల్లా కన్వీనర్ ధారావత్ భాను నాయక్ అధ్యక్షతన రవాణా రంగ కార్మికుల సమావేశం హనుమకొండ లోని సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్, జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2019 మోటార్ వెహికల్ యాక్ట్ ద్వారా వాహనదారులకి నష్టం చేసే విధంగా ఉందని దాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు, రవాణా రంగంలో పోలా ఉబర్




రాపిడ్ లాంటి బహుళ జాతి సంస్థలు రావడం మూలంగా ట్రాన్స్పోర్ట్ కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని వారి ప్రయోజనాల కోసమే రవాణా రంగ చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం వెయ్యి కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి సంఘటిత ఆసంఘటిత కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా వాటిని తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని వారు వారు పిలుపునిచ్చారు.మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రవాణా రంగ కార్మికులంతా బంద్ పాటించాలని రాగుల రమేష్, ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.సిఐటియు జిల్లా నాయకులు మందుల శీనివాస్, జి.సంపత్, రవీందర్, ఎండి. సుధన్, జి కుమార్, రమణారెడ్డి పాల్గొన్నారు.

# మత్తుతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**ప్రజాపక్షం/దామెర:** మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని పరకాల రూరల్ సీఐ రంజీత్‌రావు అన్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో దామెర పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఊరుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలను అరికట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా పరకాల రూరల్ సీఐ రంజీత్‌రావు, ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్, ఎస్సై అశోక్ హాజరయ్యారు. పరకాల రూరల్ సీఐ రంజీత్‌రావు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వాడకం వల్ల అనారోగ్యాల బారిన పడుతారని, ప్రతీ ఒక్కరూ కలిసి కట్టుగా నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దామెర ఎస్సై అశోక్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు, పెన్సిళ్లు అందించడం శుభ పరిణామం అన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతీ పాఠశాలలో ప్రహరీ క్లబ్ పేరిట ఇద్దరు విద్యార్థులతో కమిటీలు ఏర్పాటుచేశామని, విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారన్నారు. ఎస్సై కొంక అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి తాము ఉద్యోగులము అయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు సరైన క్రమశిక్షణతో చదివి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రూ. 25 వేల విలువ చేసే స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు, పెన్సిల్లను అందించానన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మావోయిస్టు నేత రవి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/టేకుమట్ల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడువుల్లో ఇటివల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ కుటుంబ సభ్యులను నల్లగొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషం రవి స్వగ్రామమైన మండలంలోని వెలిశాలకు వచ్చి గాజర్ల రవి చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు),గాజర్ల సారయ్య కుమారుడు నవీన్ ను ఎన్‌కౌంటర్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై దాడి అమానుషం

**ప్రజాపక్షం/గూడూరు:** ఇరాన్‌పై అమెరికా చేస్తున్న దాడులు అమానుషమని ఎంసిపిఐయు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ గోనే కుమారస్వామి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐయు పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ఇరాన్ పై దాడులు చేస్తూ ఆ దేశ సామాన్య ప్రజలను చంపడం దుర్మార్గమైన చర్యఅని ఈమధ్యకాలంలో పాలస్తినాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు ఎంసిపిఐయు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకోల్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యదర్శి నూకల ఉపేందర్ జిల్లా నాయకలు ఈసం రామయ్య కటకం బుచ్చిరామయ్య గుండా గాని సత్తయ్య బుల్లోజు రామ్మోహన్ చారి బండెల వీరస్వామి తదితరులు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి సహచరుల సాయం



ప్రజాపక్షం/ తొర్రూరు : రోడ్డు ప్రమాదంలో అకాలంగా మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆపన్న హస్తంఅందించారు.తొర్రూరు పట్టణానికి చెందిన, సీఆర్పీ సర్వి రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ కుటుంబానికి సాయం అందించాలని సంకల్పించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు కొంత డబ్బులను జమ చేశారు. జమ చేసిన రూ.3లక్షల20వేలను రమేశ్ దశదిన కర్మ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. డీఈఓ రవీందర్‌రెడ్డి ఉద్యోగులు సమకూర్చిన మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేసి వారిని ఓదార్చారు. డీఈఓ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఆర్పీ రమేశ్ మృతి విద్యారంగానికి తీరని లోటు అని, ఆయన అంకితభావంతో పనిచేసేవాడని గుర్తు చేశారు. విద్యార్థుల సంఖ్య పెంచడంలో, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఆయన తోడ్పాటునందించాడని కొనియాడారు.
ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ముత్తిలింగం, కొలుపుల శ్రీనివాస్, తిరుమలేశ్, భీమానాయక్, చైతన్య సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెల్తూరి మల్లేశం, నాయకులు జానకిరామ్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యా రంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బాషబోయిన సంతోష్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎల్కతుర్తి మండలంలోని గోపాలపూర్‌గ్రామంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు చిర్ర సాయి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ గోపాలపూర్ గ్రామాధ్యక్షునిగా పెండ్యాల బన్నీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాషబోయిన సంతోష్‌కుమార్, ఉట్కూరి ప్రవీణ్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి భావి భారత నిర్మాతలని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ప్రతీ ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యా రంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు చిర్ర సాయి, కొండ చరణ్, మామునూరు గణేష్, జల్లి అజయ్ పాల్గొన్నారు.

# టిపిసిసి సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీనుబాబుకు సన్మానం



**ప్రజాపక్షం/ కమలాపూర్:** రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్లశ్రీధర్‌బాబు సోదరుడు టిపిసిసి సెక్రటరి దుద్దిళ్ళ శ్రీనుబాబును టిపిసిసి సెక్రటరీగా నియమితులైన సందర్భంగా హన్మకొండ రాంనగర్ శ్రీ భువనేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుద్దిళ్ళ శ్రీను బాబును హుజురాబాద్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరి విష్ణుదాస్ వంశీధర్‌రావు,తెలంగాణబ్రహ్మణసేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మోత్కురి రాము సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ శర్మ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఉదయమర్రి కృష్ణమూర్తి, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మారెడ్డి, 52 డివిజన్ అధ్యక్షుడు తడుక సుమన్, టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ మహిళ అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, దేవులపల్లి హరిహరన్, పండితులు బ్రాహ్మణపల్లి మధు శర్మ, శంకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజారపు ప్రతాప్ పార్థీవ దేహానికి నివాళి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు రాజారపు ప్రతాప్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. కాజీపేటలోని ఆయన నివాసానికి వారు వెళ్లి ప్రతాప్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మార్కెట్ డైరక్టర్ ఇల్లందల బాబు ఉన్నారు.

## ప్రతి రైతు గౌరవంగా బతకాలనేదే..

**ప్రజాపక్షం/కొడకండ్ల:** రైతులు గౌరవంగా బతకాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. రైతన్నలకు రైతు భరోసా మహోత్సవ కార్యక్రమాన్ని మండలంలో రైతు వేధికలో నిర్వహించగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. సురేష్ నాయక్ మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలనే ఉద్దేశంతో 9రోజులలో రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. నియోజకవర యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ మధుసూధన్, నాయకులు యాకయ్య, వెంకట్‌రెడ్డి, వెంకన్న, రమేష్, క్రాంతి కుమార్, సతీష్, మనోహర్, వెంకట్రామ్ నాయక్, పాల్గొన్నారు.
**పాలకుర్తి:** సీఎం రేవంత్‌రెడ్డి రైతు బాంధవుడు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడారు.

# 70లక్షల మంది రైతులకు భరోసా



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. తోమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల మంది రైతన్నలకు రైతు భరోసా నిధులను జమచేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న బిరం శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న రైతులకు సుమారు తోమ్మిది వేల కోట్లా రూపాయలు వెచ్చించి 70 లక్షల మంది రైతన్నలకు రైతు భరోసా నిధులు జమచేయడం జరిగిందని అన్నారు. ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలును కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతూ ముందుకు వెళుతుందని ఈసందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో మండల మూత్ అధ్యక్షులు బోల్లికోండ మధు జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి మండల నాయకలు బుడిగే సతీష్ ఎండి రసూల్ సూర గంగయ్య పెద్ద సంఖ్యలో నాయకలు పాల్గోన్నారు.

# ఏడు రకాల వైద్య సేవలు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైధరాబాద్ వారు మంగళవారం మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో అర్జుల సంపత్‌రెడ్డి అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా క్యాంప్ ఇంచార్జిలు వినేష్,వెంకట్, ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరంలో ప్రత్యేకమైన ఏడు రకాల వైద్య సేవలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. దీనిలో సాధారణ చికిత్స, పిల్లలకు సంబంధించిన చికిత్స, చర్మవ్యాధులు, సుఖవ్యాధులు, ఇతర వ్యాధుల గురించి చికిత్సలు అందించి అవసరం ఉన్న వారికి ఆపరేషన్ కోసం గ్రామం నుండి ప్రత్యేకంగా ఉచిత బస్సు ఏర్పాటుచేసి ఆపరేషన్ చికిత్సలు చేసిన అనంతరం తిరిగి ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు.

# రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం





**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా పెట్టుబడి సహాయం అందజేసి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఆర్టిఏ మెంబర్ సుంకర రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొము రయ్య, అంబాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, చల్ల రేణుక, తోట రంజిత్, పద్మ, కోమల, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**వేలేరు :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతులకు వానాకాలం సీజన్ పంటల పెట్టబడి కింద రైతు భరోస నిధుల మంజూరు విజయోత్స సభ వేడుకల వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బాగంగా మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని రైతు వేధికలో జరిగిన రైతుభరోస విజయోత్సవ సంబరాల వేడుకల వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించగా ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా వేలేరు ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న హాజరై మాట్లాడారు రాష్ట్రప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వానాకాలం సీజన్ పంటల పెట్టుబడి కింద నిధులు మంజూరులోబాగంగా వేలేరు మండలంలోని 8483 మంది రైతులకు రూ,10,82,27642 వారి ఖాతాలలో జమఅయ్యాయని తెలిపారు కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎంపిఒ భాస్కర్,ఎఇఒ రాజశేఖర్,గ్రామపంచాయితీకార్యదర్శి జూల రవికుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండల కేంద్రం లో ని తాళ్లపాడు సెంటర్ లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనార్గాయణ ఆధ్వర్యంలో మంగళవారం రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్బంగా మండల కేంద్రం లోరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అంతకంటే ముందు తాళ్లపాడు సెంటర్లో బాంబులు కాల్చి రైతు లకు, ప్రజలకు, రహదారి వెంట వెళ్లే వారికి స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వేముల చంద్రకర్ రెడ్డి, మిల్కూరి ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ములుగు ఉపాధ్యక్షులు దొంతర వీన కుమార్, ఎన్ ఎస్ యు ఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మూడు వీరేశం, చిన్నోజు శీను, బోయిని సుధాకర్, కొంపల్లి దేవేందర్ రెడ్డి, మాడ ప్రకాష్, బోడ రాములు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/టేకుమట్ల:**కాంగ్రెస్‌అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని ఎప్పటికి కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొటగిరి సతీష్‌గౌడ్ అన్నారు.సాగు చేసుకునే భూములన్నిటికీ రైతు భరోసా సకాలంలో వేసిన సందర్బంగా సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటి సిఎం భట్టు విక్రమార్క,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులకు మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. జిల్లా అధికార ప్రతినిధి ఆజ్మీరా జంపయ్య ముఖ్యఅతిథిగా వారు మాట్లాడారు. జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గోన్నారు.

**తొర్రూరు :** రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్ అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల



చేయడాన్ని హర్షిస్తూ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సంతోశ్ మాట్లాడారు.కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, పీఏసీఎస్ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి, నాయకులు పెరటి యాకూబ్‌రెడ్డి, గుండాల నర్సయ్య, నల్లపు రాజు, వెన్నెం సోమిరెడ్డి, కాసర్ల రంగయ్య, గూడెల్లి రామచంద్రయ్య, అజ్మీర రమేశ్, అశోక్, సహదేవ్, వెలుగు మహేశ్వరి, అనిత, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ సెంటర్ లో వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు పండుగ పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా గణపురం మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ అధ్యక్షతన రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది. కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మంగపేట:** రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని వైస్సార్ విగ్రహం వద్ద కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా పథకం నుండి ఖరీఫ్ సాగు కు పెట్టుబడి సాయం క్రింద నేరుగా రైతుల అకౌంట్ కు డబ్బులు జమ అయినా సందర్భంగా నిర్వహిస్తున్న సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర పంచాయతీ రాజ్, శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్ర పఠలకు పాలాభిషేకం చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ఖరీఫ్ పంట కు పెట్టుబడి సాయం క్రింద ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు రైతు భరోసా నిధులు అందించినందుకు గాను మండలం లోని రైతన్న లతో పాటుగా రైతు భరోసా సంబరాలను మండల కేంద్రంలో టపాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాత లకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వనికి కృతజ్ఞతలు అని రైతన్నలు తెలియజేశారు. మంగపేట మండలం లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ కమిటీ అధ్యక్షులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రసంగం వినేందుకు ఉత్సాహం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాల్లోని రైతు వేదికల్లో రైతుల సందడి కనిపించింది. ముఖ్యమంత్రి ప్రసంగం వినేందుకు రైతులు ఉత్సాహం చూపారు. సాయంత్రి 4 గంటలకు రైతు వేదికల్లో ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. లింగాలఘనపురం మండంలోని బండ్లగూడెం రైతు వేదికలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, ఆర్‌టిఎ సభ్యులు అభి గౌడ్ పాల్గొనగా జనగామ మండలం ఓబుల్‌కేశవాపూర్ రైతు వేదిక కార్యక్రమంల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, బచ్చన్నపేట రైతు వేదికలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, దేవరుప్పుల మండలం నీర్మాలలో అడిషనల్ కలెక్టర్ సుహాసిని, తహాశీల్దార్ అండాలు, స్టేషన్‌ఘనపూర్ రైతు వేదికలో ఆర్‌డిఓ వెంకన్న పాల్గొన్నారు.

**కమలాపూర్:**కమలాపూర్ మండలంలోని గూడూరు, వంగపల్లి గ్రామాలలో రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు వీక్షించారు. తహాశీల్దార్ సురేష్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవిందర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని వంశీకృష్ణ గౌడ్, కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు వంశీ, కాంగ్రెస్ యువజన సంఘం యూత్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు రైతులు, మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్,ఏవోలు పాల్గొన్నారు.

## భద్రంగా భూగర్భ జలాలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భూగర్భ జలాలు భద్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. స్పెషల్ డ్రైవ్‌గా జనగామలో జలనిధి కార్యక్రమం చేపట్టగా స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి మన జిల్లామన నీరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన స్పెషల్ డ్రైవన్‌ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం ఉండాలని, వాటితో పాటు మ్యాజిక్ సోక్‌ఫిట్స్, ఫారామ్ పాండ్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రాక్చర్ బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రాక్చర్ ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు కూడా వారి పరిధిలో భూగర్భ జలాల సంరక్షణ చర్యలుచేపట్టాలని, భూగర్భ జలాలను సంరక్షించడంతోపాటు ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా చూస్తే భవిష్యత్‌లో మనకు నీటి కొరత ఉండదన్నారు. అందరూ సహకరించాలని సూచించారు.

## ఎలక్ట్రానిక్ మీడియా సబ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా షఫీక్

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్ జిల్లా సబ్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గా సయ్యద్ షఫీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం కాటారం మండలకేంద్రంలోని డివిలెన గ్రార్డెన్స్‌లో ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షుడు అడప రమేష్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల సమావేశం నిర్వహించారు. సయ్యద్ శఫీక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం షఫీక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సబ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం సంతోషకరమని,తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను కమిటీ సభ్యులతో కలిసి వారి సలహాలు,సూచనల మేరకు తోటి మిత్రులకుఅక్రిడిటేషన్లు, విద్య, ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తానని అన్నారు. రంజిత్ వి6,బత్తుల మహేష్ హెచ్‌ఎం టివి,రాజబాపు సాక్షి టివి,సంపత్ రావు మహా న్యూస్,శ్రావణ్ ఎన్ టివి,మొహమ్మద్ దీన్ రాజ్ న్యూస్,సాకేత్ ఏబిఎన్,కోల మహేష్ ప్రైమ్ 9 న్యూస్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సర్వీస్ రోడ్డుపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గబ్బెట గ్రామానికి చెందిన చిట్యాల సంపత్, అతని కుమారుడు, బామ్మర్ధి మహేష్ ముగ్గురు కలిసి పల్సర్ మోటార్ సైకిల్‌పై గబ్బెట నుండి రఘునాథపల్లికి వస్తున్న క్రమంలో బస్టాండ్ సమీపంలోని అందర్‌పాస్ వద్దకు చేరుకున్న క్రమంలో గొర్రెలతో ఉన్న రాంగ్‌రూట్లో వెళ్తున్న బొలెరో వాహనం మోటార్ సైకిల్‌ని ఢీకొంది. మహేష్‌కు కాలు విరిగింది. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎల్‌ఒసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన మమత అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇందుకు ఆపరేషన్ కోసం ఎల్‌ఓసీకి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయిన రూ. లక్షా75వేల ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు అశోక్‌రెడ్డి, అంజిరెడ్డి, సమీర్, సాకెత్ తదితరులు ఉన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధలోని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శైలజ ఆధ్వర్యంలో విధ్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. చిన్ననతంలోనే మాదక ద్రవ్యాలు గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా సమాజాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు. ఎక్కడైనా అమ్మినా, వాడినా వారిని వెంటనే గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కరుణశీల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మసుమతి, సంతోష, కళాశాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సిఎం ముఖాముఖి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** రైతు భరోసా లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో 9వేల కోట్లు జమ చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి ఆయా రైతు వేదికల వద్ద సంబరాలు చేసుకున్నారు. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం నర్సాపూర్, ఆవంచ, లింగాపూర్, గ్రామాలలోని రైతు వేదికల్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడారు. నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కార్పొరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రసంగాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ నాయకులు హబీబ్ ఖాన్ వినోద తదితరులు వీక్షించారు.

## యాదవుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

### బిసి జనసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్



**ప్రజాపక్షం/రామాయంపేట, :** ఈనెల 30న హైద్రాబాద్‌లో తలపెట్టిన యాదవుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ జనసభ వ్యవస్థాపక అధ్యక్షులు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు రాజారాంయాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రామాయపేటలో ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ మంత్రి వర్గంలో యాదవులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. జనాబా తామాష ప్రకారం యాదవులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంబించాలన్నారు. యాదవ కార్పోరేషన్‌కు 10వేల కోట్లు కేటాయించాలన్నారు. స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మగౌరవ సభ నిర్వాహకులు మేకల కృష్ణయాదవ్, మెదక్ జిల్లా నాయకులు పూలపల్లి యాదగిరియాదవ్, ఊడెం దేవరాజ్ యాదవ్, బసన్నపల్లి రాజుయాదవ్, గాయంతి మల్లయ్య యాదవ్, అన్నమైన పోచయ్య యాదవ్, బత్తుల రాజు యాదవ్, బత్తుల రవి యాదవ్, బత్తుల శ్రీశైలం యాదవ్, ఎర్రగొల్ల రాములు యాదవ్, అన్నమైన రాజు యాదవ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి




**ప్రజాపక్షం/నర్సాపూర్:** మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ ప్రభుత్వ కళాశాలలో నష ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ జాన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మారకద్రవ్యాల గురించి అవి ఏ విధంగా అమ్మబడుతాయి. ఏ విధంగా కనబడతాయి గుర్తించాలో తెలియపరచడం జరిగింది. చిన్నతనంలోనే మారకద్రవ్యాల గురించి తెలుసుకోవడం వల్ల ఆరోగ్యం చాలా కాపాడుకోవచ్చా కాపాడుకోవచ్చు అన్నారు. చిన్నతనం నుండి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఎక్కడైనా అమ్మిన వాడకంలో ఉన్న వారిని గుర్తించి తమకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరళాకుమారి కవిత, బాలల సంరక్షణ కోఆర్డినేటర్ మరియు కమ్యూనిటీ ఎడ్యుకేటర్ లక్ష్మీ ప్రసన్న, ఎస్సై లింగం ఎక్సైజ్ శాఖ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాళం ఉన్న ఇంట్లో కన్నం వేసి దొంగతనం

### మెదక్ లో దొంగతనానికి పాల్పడిన మల్కాజిగిరి దొంగలు

### చోరీ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి** ;మెదక్ జిల్లా కేంద్రంలో తాళం వేసిన ఇంటికి కన్నం వేసి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను మెదక్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంటికి కన్నం వేసిన ముగ్గురు దొంగలు రూ.పది లక్షల వరకు బీరువాలో ఉన్న బంగారం, వెండితో పాటు అమెరికా డాలర్ లు చోరీ చేశారు. కానీ దొంగలు వెళ్తూ వెళ్తూ ఇంటి ముందు ఉన్న కారును సైతం చోరి చేసి వెంట తీసుకెళ్లడంతో పోలీసులకు చిక్కి కటకటాల పాలైన ఘటన మెదక్ పట్టణంలో చోటు చేసుకుంది. మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు మంగళం వారం డీఎస్పీ ప్రసన్న కుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చోరి వివరాలను ఎస్పీ వెల్లడించారు. మెదక్ పట్టణం తారక రామానగర్ లో నివాసం ఉండే కూర శేఖర్ హైదరాబాద్ లో ఉండే బంధువుల వద్దకు ఇంటికి తాళం వేసి వెళ్లారు.ఈ నెల 8 వ తేదీన ఇంటి ముందు ఉన్న కారు కనిపించకపోవడం తో పని మనిషి ఇంటి యజమానికి సమాచారం ఇచ్చింది. మెదక్ పట్టణ పోలీసులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి పరిశీలించగా ఇంట్లో ఉంచిన 15 తులాల బంగారం, 4.5 కిలోల వెండి సామాగ్రి, 3 కెమెరాలు, కీ ప్యాడ్, శాంసంగ్ ప్యాడ్, 326 అమెరికా డాలర్స్, అమెరికన్ సెంట్స్ చోరికి గురైనట్టు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరపగా చోరికి గురైన కారు ఈ నెల 19 కోదాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చిక్కింది. కారులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా హైదరాబాద్ లోని మల్కాజిగిరి కి చెందిన తిరుమలేష్ ప్రధాన నిందితుడు గుర్తించారు. కోదాడలో పోలీసులు అదుపులోకి తీసుకున్న బాల నేరస్తుడిని జూవెనల్ బోర్డు కు పంపారు. మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో విచారించగా వారి వద్ద బంగారు, వెండి ఆభరణాలు దొరికాయి. వాటిని పరిశీలించగా మెదక్ పట్టణంలో చోరికి గురైనవి గా గుర్తించి గుడాల తిలక్, గుడ్డు రాజు లను అదుపులోకి తీసుకొని వారి వద్ద 4.5 కిలోల వెండి సామాగ్రి, అమెరికన్ డాలర్స్, ఐదు గ్రాముల బంగారం, ఎలక్ట్రికల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. ఇందులో దాదాపు రూ.10 లక్షల వరకు చోరీ జరిగిందని, ఇప్పటివరకు ఆరు లక్షల వరకు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు తిరుమలేష్ పరారీలో ఉన్నాడని, త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని చెప్పారు. పట్టుబడిన ఇద్దరిపై గతంలో కేసులు ఏమీ లేవని, కానీ తిరుమలేష్ పై నల్గొండ, ఇతర జిల్లాల్లో 15కు పైగా కేసులు ఉన్నట్టు గుర్తించినట్లు తెలిపారు. మెదక్ జిల్లాలో గతంలో ఏమైనా చోరీలకు పాల్పడ్డాడా అనేది నిందితుడు చిక్కితేనే తెలిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మెదక్ పట్టణంలో జరిగిన భారీ కేసును త్వరగా ఛేదించిన మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ సీఐ మహేష్, ఎస్ఐ అమర్, పీసీలు నర్సింహులు, నిఖిల్, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి లను ఎస్పీ అభినందించారు.

## సిఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావులకు చిత్రపటాలకు క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా నిధులను ఏకకాలంలో రైతుల ఖాతాలో జమ హర్షించదగ్గ విషయమనిరైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బాజా రమేష్, పంజా మహేందర్, నసీరుద్దీన్, ఋషికేష్, అంజిరెడ్డి, బోయిని చంద్రం, శ్రీనివాస్ నాయక్, లింగస్వామి, వై.వెంకటేశం, బొమ్మన శ్రీనివాస్, తుమ్మల రమేష్, లీడర్‌ఎల్లం, మ్యాదరినర్సింలు, బన్నీ, స్వామి గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రాజు నాయక్, నాగరాజు, శ్రీశైలం, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాతృ భూమికి సేవచేయడం గొప్ప అదృష్టం

### జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామాగౌడ్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మాతృభూమికి సేవ చేయడం నిజంగా ఒక గొప్ప అదృష్టం, ఎంతో గర్వకారణమని మెదక్ జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు శంభుని రామాగౌడ్ పేర్కొన్నారు. పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామానికి చెందిన చెన్న గురుచరణ్ గత 14 సంవత్సరాలుగా భారత ఆర్మీలో విధులు నిర్వహిస్తుండ గా మంగళవారం ఆయన నివాసంలో కలిసి గురుచరణ్ బాలమణి దంపతులను శాలువాతో సత్కరించారు. రామాగౌడ్ మాట్లాడుతూ, మాతృభూమికి సేవ చేసే అదృష్టం కొందరికే దక్కుతుందన్నారు. దేశానికి గురుచరణ్ సేవలు అభినందనీయమని కొనిడా రు.

## రేగోడ్‌లో రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు



**ప్రజాపక్షం/రేగోడ్:** ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద అందిస్తున్న రైతు భరోసా సంబరాలను మంగవారం రేగోడ్ మండలంలోని రైతు వేదికలో నిర్వహించారు ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి రైతు నేస్తంలో భాంగంగా వీడియో కాన్ఫరెన్స్ ను రైతులు చూసి తిలకించేలా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యసాయ శాఖా అధిరకారి జావాద్ కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన




**ప్రజాపక్షం/రేగోడ్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రేగోడ్ మోడల్ పాఠశాలలో డ్రగ్స్ సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు సైబర్ నేరాలు ఎక్కడో చోట జరుగుతూనే ఉన్నాయని అపరిచిత వ్యక్తులు తక్కువ ధరకు వస్తువులు మేమూమెమోమొబైల్ ఫోనోలో లింకులు తదిలర వాటి పై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పోచయ్య అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ తదితరులు ఉన్నారు.



# రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- ఆత్మ కమిటీ చైర్మన్ వై .ప్రభు

**ప్రజాఫక్షం/ కొండాపూర్ :** కొండాపూర్ లో ఘనంగా రైతు పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మాట్లాడుతూ రైతులను రాజులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొండాపూర్ కూడలి లో రైతు భరోసా సంబరాలు ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ కొండాపూర్ మాజీ ఎంపిటీసీ నరసింహరెడ్డి, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రభుదాస్, జనరల్ సెక్రటరీ నర్సింలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి మండల మాజీ యువజన అద్యక్షులు సునీల్ మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం,గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు అశోక్, గంగారం, గ్రామ అద్యక్షులు గోపాల్ ,నగేస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రం తనిఖీ

- ఎంపిడిఓ సత్తయ్య

**ప్రజాఫక్షం/ కొండాపూర్:** మండల పరిదిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ సత్తయ్య మంగళవారం తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల పోషణ వారి ఎదుగుదల అందిస్తున్న పౌష్టిక ఆహారం తదితర వివరాలను అంగన్వాడీ టీచర్ శ్యామలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. ఎంపిడిఓ సత్తయ్య తో పాటు పంచాయతీ సెక్రటరీ నాషద్‌ఫాతిమా ఉన్నారు.

# కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం

- సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ది రైతుల సంక్షేమ ప్రభుత్వ మని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. .సిద్దిపేట నర్సాపూర్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెట్టుబడి సాయం కింద రైతు భరోసా రైతులకు ఎకరానికి ఆరు వేలు అందించటంపై హర్షం వ్యక్తం చేసి రైతులతో కలసి స్వీట్లు పంచుకొని, టపాకాయాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి కింద ఎకరానికి 6వేలు రూపాయలు రైతుభరోసా కింద రైతుల ఖాతాలో సిఎం రేవంత్‌రెడ్డి జమచేసినట్లు తెలిపారు. రైతులకు,ప్రజలకు,మహిళలకు ఇచ్చిన మాటలు అన్ని కాంగ్రెస్ సర్కార్ నేరవేరుస్తుందన్నారు. రైతులకు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా



నన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మెజార్టీ స్థానాలు కట్టబెట్టాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్, అర్షద్. హుస్సేన్, గ్యాదరి మధు. గయాసోద్దీన్,సజ్జు, కావేరి, పద్మారెడ్డి. రాజిరెడ్డి, శ్రీకాంత్, ఫయాజ్, సలీం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకూడదు.

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకూడదని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మిషన్ పరివర్తన నష ముక్తి భారత్ , మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్దుల శాఖ ఆద్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కళాశాల విద్యార్థులతో కలసి వెలుగు కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. భారత దేశాన్ని నశా ముక్త భారత్ గా నిర్మించాలని యువత చెడు అలవాట్లకు బానిస కాకూడదని డ్రగ్స్ ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసలై చదువుల పాడు చేసుకోవద్దని ఉన్నత చదువులు చదువుతూ యువత ఉన్నత శిఖరాలను అదిరోహించాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులతో నషముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి, మున్సిపల్ కమీషనర్ , ఎక్సైజ్ డిపార్ట్మెంట్ జిల్లా పోలీసు అధికారులు దివ్యాంగులు ,వయోవృద్దుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, జిల్లా మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి జెండర్ స్పెషలిస్ట్ , విశాల నష ముక్తి జారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బాగుంటే దేశం బాగుంటుంది

బీఆర్ఎస్ నాయకులు పడమటి అనంత్ రెడ్డి



**ప్రజాఫక్షం/ కొండాపూర్:** రైతన్నకు అండగా ఉంటూ వారి సమస్యలను ఆర్థిక పరిస్థితులను గుర్తించి సుమారు రూ. 20 లక్షల సొంత నిదులతో 400 వందల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 బస్తాల ఎరువు బస్తాలను పంఫిణి చేసి గొప్ప వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. పడమటి అనంత్ రెడ్డి కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలో రైతన్నకు తన వంతుగా సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ యువ నాయకుడు రైతు భాందవుడు పడమటి అనంత్ రెడ్డి తన స్వగ్రామమైన గుంతపల్లి లో మంగళవారం రోజు రూ.20లక్షల సొంత నిదులతో భూమి ఉన్న 400 వందల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 3 బస్తాల 2020–2013 ,2 బస్తాల యూరియా మొత్తం ప్రతి కుటుంబానికి 5 ఎరువుల బస్తాలను పంఫిణి చేసి రైతు కళ్లలో ఆనందాన్ని నింపారు . ఈ సందర్బంగా అనంత రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటే దేశం బాగుంటుందని దేశానికి వెన్ను ముఖ రైతన్న అని కొనియాడారు. రైతులు పడే ఇబ్బందులను వారి సమస్యలను వారి ఆర్థిక పరిస్థితులను దృష్టి ఉంచుకొని రైతు ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని తన వంతుగా రైతులకు ఈ సహాయం చేయడం నాకు చాలా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు, యువకులు, అనంతరెడ్డి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన




**ప్రజాపక్షం/పాపన్నపేట:** మత్తు ఓ మహమ్మారి.. సరదాగా మొదలయ్యే వ్యసనం, నిండా మునిగే వరకు తెలియదు. నిజం తెలిసే సరికే బతుకులు చిత్తవుతాయి అంటూ పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కుర్తివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హితవు పలికారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు సూచనల మేరకు ఈ నెల 20 నుండి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం పాపన్నపేట మండలం కుర్తివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సెల్ ఫోన్ల వినియోగానికి అలవాటు పడ్డ, కొంత మంది విద్యార్థులు ఆన్లైన్ గేంలు, గంజాయి, చాక్లెట్లు, మత్తు పదార్థాలు, నార్కోటిక్స్, విస్కీ లాంటి సేవించడం లాంటి దుర్వసనాలకు అలవాచు పడుతున్నారని చెప్పారు. చెడు సావాసాలకు లోనై బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాపోయారు. తప్పుడు మార్గం ఎంచుకొని,కేసుల్లో ఇరుక్కోవద్దని హెచ్చరించారు. వారోత్సవాలను పురస్కరించుకొని, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలు విష్ణువర్ధన్, నూమన్, ఆర్థిక ప్రియలకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, హెచ్ఎం శ్రీనివాస్ రావు, మేగ్యా, వెంకట్రంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిపై కక్ష తప్పడు కేసులు

**ప్రజాపక్షం/కొండపాక:** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సై గతంలో ఒక పౌరుడిని వేధించడంతో ఆదాబ్ హైదరాబాద్ పత్రికలో వాస్తవాన్ని వెలుగులోకి తేవడంలో కక్ష పెంచుకుని అక్రమ కేసులు బనాయించి బెదిరిస్తున్నాడని తిప్పారంకు చెందిన కొండపాక మండల ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ సురేష్ తెలిపారు.తాను పత్రిక ద్వారా నిజాలను వెలికి తీయడంతో కక్ష పెంచుకున్న ఎస్సై శ్రీనివాస్ అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నాడు.ఇటీవల నా పొలం పనుల నిమిత్తం నా వ్యవసాయ పొలం దగ్గరకి వెల్లగా అక్కడ నా పొలానికి వెళ్లే దారికి అడ్డంగా టిప్పర్ లారీని రైతులు అపారు.నా పనులు ముగించుకొని వచ్చేసరికి ఎంఎస్ సీడ్స్ వారికి రైతులకు గొడవలు జరుగుతున్నాయి. నేను చూసి అక్కడికి వెళ్లి అడగగా ఎంఎస్‌సీడ్స్ వారు నాపై దుర్భాషాలాడారు. దీనిపై సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ మే 14న రోజు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.అయిన ఇంతవరకు నా ఫిర్యాదు పై ఎలాంటి కేసు నమోదు చేయకుండ నన్ను మానసికంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నాడు.తనకు వారి నుండి ప్రాణహాని ఉందని తనకు న్యాయం చేయాలని హెచ్ఆర్‌సీలో మంగళవారం ఆశ్రయించినట్టు తెలిపాడు.

# మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదు

సీఐ రవీందర్‌రెడ్డి పిలుపు




**ప్రజాఫక్షం/ జిన్నారం :** మాదక ద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదని ఐడిఏ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26 ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో బాగంగా బొల్లారం లోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలో ఐడిఏ బొల్లారం ఇన్స్పెక్టర్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పలితాల గురించి ఇన్స్పెక్టర్ రవీందర్‌రెడ్డి అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే మత్తు పదార్థాల వినియోగం వాటి దుష్పలితాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాద్యత ప్రతి యొక్కరిపై ఉందన్నారు. ప్రతి పౌరుడు తన భాద్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు.

# ఎస్సీ, ఎస్టీ లకు రక్షణ కల్పించలేరా

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ప్రజాపక్షం/మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లకు రక్షణ కల్పించలేరా అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మెదక్ కలెక్టర్ కార్యాలయం లో అట్రాసిటి, భూమి, ఎస్సీ, ఎస్టీ ల సమస్యల పై సమీక్ష చేశారు. ఈ సమావేశం లో దళిత సంఘాల నా యకులు పి.శంకర్,దుబాషి సంజివ్,మైసయ్య, రా జు,మురళి తదితరులు వివిధ



సంఘటనలు చైర్మన్ దృష్టి కి తీసుకవచ్చారు. డిబిఎఫ్ నాయకులు పి.శంకర్ మాట్లాడుతూ, నిజాంపేట్ మండలం బచ్చురాజ్ పల్లిలో దళిత రైతు పై దాడి చెసిన నిందితులును అరెస్టు చెయలెదన్నారు.చేగుంట మండలం రెడ్డిపల్లిలో దాడి చెసిన పట్టించుకొవడం లేదని,మా అక్కను నిర్భంధించారని బాధితుడు సురేష్ విన్నవించారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గౌతొజి గూడ సాంఘిక బహిష్కరణ కేసులో నేటికి చార్జిషిటు వెయలేదని తెలిపారు.

**పౌర హక్కుల దినోత్సవానికి సమయం ఇవ్వలేరా**

ప్రతి నెల చివరన జరపాల్సిన పౌర హక్కుల దినోత్సవాన్ని జరిపెందుకు నెలలో ఒక రోజు తహసీల్దారు, ఎస్.ఐ లు సమయం ఇవ్వలేరా అని అడిషనల్ కలెక్టర్ ను ప్రశ్నించారు. సంవత్సరం యాక్షన్ ప్లాన్ రూపొందించి పౌర హక్కుల దినోత్సవం జరిపి కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని తెలిపాతరు ప్రభు త్వ పధకాల లైన అంబేద్కర్ విద్యానిధి,కులాంతార వివాహ తదితర పధకాల పై ప్రచారం చేయాలన్నారు. జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవన్ కు 15 రోజులలో స్థలం కేటాయించాలని అదేశించారు. మెదక్, నర్సాపూర్, నిజాంపేట్ లో తొలగించి న మహనీయుడు అంబేద్కర్ విగ్రహలను తొలగించి సంవత్సరాలు గడుస్తున్న తిరిగి ప్రతిష్ఠించాలన్నారు. మెదక్ పట్టణంలో ని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను ఎస్సీ లకు ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు.బెస్ట్ అవలెబుల్ పధకంలో నిధులు విడుదల చేయకపొవడంతో విద్యార్థులు నరకము అనుభవిస్తున్నారని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ తెలిపారు. ఈ సమావేశం లో అర్డిఒలు,డిఎస్పి లు ,.రాష్ట్ర కమిషన్ సభ్యులు ప్రవిణ్, జిల్లా శంకర్, నీలాదేవి, లక్ష్మినారాయణ, రాము బాబు నాయక్, డిఎస్ డిఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా కలెక్టర్ తన చాంబార్ లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.



# రైతు భరోసా సంబురాలు..

## సారంగాపూర్ లో ఘనంగా

**ప్రజాపక్షం/సారంగాపూర్** :సారంగాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో రైతు భరోసా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రైతు సంక్షేమమే రాష్ట్రానికి సుభిక్ష అని మండల పార్టీ అధ్యక్షుడు బుల్లోడు నరసయ్య అన్నారు. ఇందులో దశరథ రాజేశ్వర్,అబ్దుల్ అది,బొల్లోజు నర్సయ్య,బోజా గౌడ్,రాజ్మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి,అట్ల పోతారెడ్డి,మారుతి రెడ్డి లింగరెడ్డి,సత్యపల్ రెడ్డి,లక్ష్మన్,నారాయణ్ రెడ్డి,శ్రీనివాస్ తదతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేశ్వరం రైతు వేదికలో

**ప్రజాపక్షం/లోకేశ్వరం** : లోకేశ్వరం మండలంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ మండల ఆయా నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయడంతో రైతులతో కలిసి లోకేశ్వరంలోని రైతు వేదికలో,మన్మద్ గ్రామంలో మాజీ ఎంపీపీ లలిత భోజన్న మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు వేయడంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగేష్ గౌడ్ సాయి ప్రసాద్ హర్ష ప్రసాద్ షఫీ కాంగ్రెస్ నాయకులు

# ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌కు సన్మానం..



**ప్రజాపక్షం/ముధోల్** : నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జాదవ్ అనిల్ కుమార్‌ను మంగళవారం ఆసుపత్రి సిబ్బంది.ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇటీవలే హైదరాబాద్ పట్టణంలో సుమన్ టీవీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానంలో భాగంగా నవజాత శిశువులకు నియోజకవర్గ వ్యాప్తంగా అందించిన సేవలకు గాను బెస్ట్ డాక్టర్ అవార్డును అందుకున్నారు.దీంతో ఆసుపత్రి సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ అనిల్ కు మార్ జాదవ్ మరిన్నిసేవలు అం దించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైద్యులు సాయి సువర్ధన్,మల్లికార్జున్,హెడ్ నర్సులు పద్మ, సరోజ,కల్పన,రేణుక,ప్రేమలత, ఏఎన్ఎంలు అరుణ ,సునీ త,భీంభాయ్,స్టాఫ్ నర్సులు భూలక్ష్మి ,సాయి కృష్ణా, స్పంద న,టీబీ సూపర్వైజర్ లాలయ్య,ఆరోగ్య మిత్ర గోపి, అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్,శ్రీనివాస్,రాష్ట్రపాల్ తో పాటు తదితరులున్నారు.

# పోలీసుల ప్రతిభను వెలికితీసేందుకే జిల్లా స్థాయి పోలీసు

## డ్యూటి మీట్..ఎస్పి జానకి షర్మిల..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** : నిర్మల్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల జిల్లాలో మొట్ట మొదటి సారిగా పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా స్థాయి పోలీసు అధికారులు,సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటీ మీట్..నిర్వహించడం జరుగుతుందని,విధుల్లో రాణించాలంటే వృత్తినైపుణ్యం సాధించాలని ఆదేవిధంగా న్యాయనిరూపణ జరగాలంటే సరైన,అధారాలు,నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పీ అన్నారు.తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగా కంప్యూటర్,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్,ప్యాకింగ్ లిఫ్టింగ్ ,బాంబ్ డిస్పోజల్,పోలీస్ జాగిలాల విభాగంలో ట్రాకిం గ్,ఎక్స్‌ప్లోజివ్ విభాగాల్లో,ఫోటో,వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి.ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని తెలియాజేశారు.ఈ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించటం జిల్లాలో ఇదే మొదటి సారి కావున జిల్లా పోలీస్‌సిబ్బంది అన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకి మంచి పథకాలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,డిఎస్బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్ఐలు రామ్ నిరంజన్ రావ్(అడ్మిన్),శేఖర్,రమేష్,రామ కృష్ణ,ఆర్ఎస్సైలు,డాగ్ స్క్వాడ్ బృందం,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొలకెత్తని విత్తనం.. లబోదిబోమంటున్న సోయా రైతు..



**ప్ర.జాపక్షం/నేరడిగొండ** : మృగశిర కార్తె పూర్తయి ఆరుద్రలో అడుగుపెట్టిన అన్నదాకు అన్ని అవంతరాలే ఏర్పడుతున్నాయి.పులకిచిన నేల తల్లికి తడి ఆరుతూ రైతన్నకు ఎనలేని ఎదురు దెబ్బలు తగులుతున్నాయని చెప్పాలి.ఒకవైపు వర్షాలు లేక ఆకాశం వైపు ఎదురుచూస్తున్న రైతన్న అదే అదును చూసిన కొంతమంది మండలంలోని డీలర్లు నాసిరకం విత్తనాలను అమ్మి రైతులకు ఎనలేని నష్టం తెచ్చారని అన్నదాతల ఆరోపిస్తున్నారు.నేరడిగొండ మండలంలోని తేజాపూర్,బుద్ధికొండ,తదితర గ్రామాలలో ఒక కంపెనీకి చెందిన సోయా విత్తనం సుమారు 150 ఎకరాలలో వేసిన అన్నదాత ఆ కంపెనీకి సంబంధించిన విత్తనమే మొలవకపోవడంపై అనుమానాలతో ఉన్నామని అన్నారు. వేరసి సోయా రైతులనుల ఆ కంపెనీ విత్తనాలు నట్టేట ముంచాయని అన్నారు.ఈ సందర్భంగా రైతు దిగాలుగా తన పంట పోలాల వైపు ఎదురు చూడడం చూస్తే అందర్నీ ఆలోచింపజేస్తున్న సంఘటన.ఈ విషయమై రైతులు సదరు డీలర్ వద్దకు వెళ్లి అడగగా కొంతమందికి వేరే కంపెనీ విత్తనాలు ఇచ్చి మిగతా రైతులకు మొండి చేయి చూపెట్టారని చేతులెత్తేసారని తెలిపారు.ఈ సదర్భంగా రైతులు మాట్లాడుతూ మండల వ్యవసాయధికారిణిని ప్రజాపక్షం ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా ఏవో కృష్ణవేణి,మాట్లాడుతూ ఇప్పటివరకు రైతుల నుండి మాకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని ఎవరైనా ఫిర్యాదులు చేస్తే శాఖపరమైనన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మాకు న్యాయం జరిగేది ఎప్పడు..?

## అక్రమ కారుణ్య నియామకాన్ని రద్దు చేయాలని జే.ఉషారాణి ఫిర్యాదు

## పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** : గత రెండేళ్లుగా న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని నిర్మల్‌కు చెందిన బాధితురాలు జే.ఉషారాణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఓ కారుణ్య నియామకాన్ని రద్దు చే యాలని కోరుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆమె తెలిపారు.విరవాల్లోకి వేళ్తే మరణించిన ఎ.పోశెట్టి కుమార్తై ఎ.జ్యోతిని నిర్మల్‌లోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో కారుణ్య నియామ కం కింద ఉద్యోగంలో నియమించడం అక్రమమని ఉషారాణి ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం జ్యోతి నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్నారని,ఈ నియామకాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు.నియామకంలో అక్రమాలు.శ్రీమాతి ఎ జ్యోతి నియామకంలో పలు అక్రమాలు జరిగినట్లు ఉషారాణి స్పష్టం చేశారు.తేదీల వ్యత్యాసం : దరఖాస్తు తేదీ,మరణ తేదీ,మరియు ధ్రువీకరణ పత్రాల జారీ తేదీల్లో స్పష్టమైన వైరుధ్యాలున్నాయి. మరణం సంభవించకముందే దరఖాస్తు తేదీ కంటే ముందు లేదా చాలా ఆలస్యంగా ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్లు ఆధారాలున్నాయి.

**ధ్రువీకరణ పత్రాల జారీలో లోపాలు...**

నిర్మల్ నియామకానికి వర్తించన బాల్కొండ తహసీల్దార్ జారీచేసిన ధ్రువీకరణ పత్రాలు,అలాగే నిర్మల్ తహసీల్దార్ ద్వారా కాకుండా విఆర్ఓ ద్వారా జారీ అయిన కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ వంటి సమస్యలు ఉన్నాయి.జి.ఓ ఉల్లంఘన జి.ఓ నం 349 ప్రకారం,కారుణ్య నియామకానికి పెళ్లి కాని కుమార్తై మాత్రమే అర్హురాలు అయితే,నియమించబడిన ఎ. జ్యోతి 02.02.2006న వివాహం చేసుకున్నారు.ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం ఈ అక్రమ ని యామకాన్ని అధికారులు తక్షణమే పరిశీలించి, బాధ్యులపైచర్యలు తీసుకోవాలని ఉషారాణి ఉన్నతాధికారులను అభ్యర్థిస్తున్నారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని ఆమె స్పష్టం చేశారు.

# అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి..



## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్..

**ప్రజాపక్షం/బైంసా** : పర్యావరణ పరిరక్షణ కు అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.మంగళవారం బైంసాలోని ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీ లో శ్యామ్ ప్రసాద్ బలిదాస్ దివస్ కార్యక్రమాల సందర్భంగా మండల బిజెపి ఆధ్వర్యంలో తులసి మొక్కల పంపిణి చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు.దేశ ప్రజలందరికి ఒకే దేశం ఒకే చట్టం ప్రజలందరికి ఒకే దేశం ఒకే చట్టం ఉండాలన్న ఉద్దేశంతో భారతీయ జన సంఘ్ ను స్థాపించిన ఘనత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేనన్నారు.ప్రధానమంత్రి మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి,బిజెపి నాయకులు సొలంకి భీమ్ రావ్,పెండ్ పెల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మహిళలు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సు..




**ప్రజాపక్షం/దిలావర్‌పూర్** : మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని డ్రగ్స్,గంజాయి.కొకెన్,గ్రామీణ ప్రాంతాల్లో దొరికే తెల్ల కల్లు వంటి వాటికి దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రవీందర్ అన్నారు.మంగళవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో క్రమ శిక్షణ కలిగి చెడు అలవాట్లుకు లోను కాకుండా ఉండాలని ఉన్నతమైన లక్ష్యాలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని సూచించారు.విద్యార్థి దశలో సరైన క్రమ శిక్షణ లేకపోతే జీవితం నాశనం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రవీందర్,కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మాలెపు కృష్ణ ,ఏజీఎంసి ఆనందం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల మత్తులో పడొద్దు..



**ప్రజాపక్షం/కుంటాల** : మాదక ద్రవ్యాల మత్తులో పడి విద్యార్థులు,యువత బంగారు భవిష్యత్తును బలి చేసుకోవద్దని ఎస్సై అశోక్ అన్నారు.మంగళవారం యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కల్లూరు వాసవి విద్య సంస్థలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగాఈ అడుగులు వేయాలని సూచించారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటిని తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతోపాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బోయి సాయిలు,గట్టుపల్లి శ్రీనివాస్, జానకి రావు,విద్యార్థి ని విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..



**ప్రజాపక్షం/ముధోల్** : ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముధోల్ సీఐ.జి.మల్లేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మాదకద్రవ్యాల దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాలకు యువత విద్యార్థులు దూరంగా ఉంటూ ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.మత్తు జీవితాలను చిత్తు చేస్తుందని పేర్కొన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో,పాఠశాలల్లో విద్యార్థులు యువతకు అవగాహన కార్యక్రమాలను నిర్వహస్తున్నామని వెల్లడించారు.తమ పరిసరాల్లో మత్తు పదార్థాలను అక్రమంగా విక్రయిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.మత్తు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువత విద్యార్థులకు పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.